క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

కట్టంగూర్ : మండల ప్రత్యేక అధికారిగా మైనార్టీ వెల్ఫేర్ అధికారి తిప్పన విజయేందర్ రెడ్డి గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, కార్యాలయ సిబ్బంది ప్రత్యేక అధికారికి శాలువాకప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ సన్నిఅబ్రహం, సూపరింటెండెంట్ చలపతి, ఏపీఓ రాంమోహన్ ఉన్నారు.

కనగల్ : మండల ప్రత్యేకాధికారిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, సూపరింటెండెంట్ అల్తాఫ్, ఎంపీఓ సుమలత, జూనియర్ అసిస్టెంట్ గోవర్ధనబాయ్ తదితరులున్నారు.

మర్రిగూడ : ఎంపీపీ పదవీకాలం ముగియడంతో గురువారం మర్రిగూడ మండల ప్రత్యేకాధికారిగా ఏడీఏ ఎల్లయ్య బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, సూపరింటెండెంట్ యాకుబ్ ఉన్నారు.

శాలిగౌరారం: మండల ప్రత్యేక అధికారిగా నకిరేకల్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు రామారావు గురువారం ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుందరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

మర్రిగూడ : కమ్మగూడ పరిధిలోగల బోజ్యా తండాలో మర్రిగూడ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ దీపక్ ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సుజాత, హెచ్ఈఓ విజయ్‌ప్రసాద్, పీహెచ్ఎన్ కమల, సూపర్‌వైజర్ విజయమ్మ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



బాలుగౌడ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన డీఆర్‌డీఏ ఐకేపీ సిబ్బంది నకిరేకల్ క్లస్టర్ లెవల్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గునగంటి బాలుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా జిల్లా వెంకన్న, సహాయ కార్యదర్శిగా మట్టిపల్లి ప్రసాద్, కోశాధికారిగా వి.జ్యోతి, ఈసీ మెంబర్‌గా జంపాల రేణుక, అడ్వయిజర్‌గా శ్రీనివాస్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్‌గా కొండ మట్టయ్య గౌడ్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే వేముల వీరేశం, ఏపీడీ మోహన్‌రెడ్డి అభినందించారు.

ముందస్తు అరెస్ట్

చండూరు : నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరుతూ జూలై 5న బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన చలో టీజీపీఎస్సీ భవన్ ముట్టడికి తరలివెళ్లకుండా ముందస్తుగా స్థానిక బీజేవైఎం నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి చండూరు స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయినవారిలో పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, బొబ్బిలి శివ, పేర్ల గణేశ్, పెసర్ల హరీశ్ ఉన్నారు.

నాంపల్లి : టీజీపీఎస్సీ భవనం ముట్టడికి వెళ్లకుండా స్థానిక బీజేవైఎం నాయకులను ముందస్తుగా స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో నాంపల్లి సతీష్, పోలగోని శ్రీకాంత్, పంగ లింగస్వామి తదితరులు ఉన్నారు.

మూఢనమ్మకాలపై కళాజాతా

కట్టంగూర్ : మూఢనమ్మకాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాగృతి పోలీసు కళాబృందం గురువారం కళాజాతా నిర్వహించారు. అదేవిధంగా రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళల మెడలో బంగారు ఆభరణాల అపహరణ, ఏటీఎం దొంగతనాలు, సోషల్ మీడియా, షీటీం, నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎస్.శ్రీను పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

మునుగోడు: ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక, చెరువుల్లో మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపీడీఓ పూజతో కలసి ఇసుక ట్రాక్టర్ల యజమానులకు పలు సూచనలు చేశారు. ఎంపీఓ స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళావేదిక నియోజకవర్గ అధ్యక్షుడిగా నాగరాజు

శాలిగౌరారం: తెలంగాణ కళావేదిక తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన కళాకారుడు వేముల నాగరాజు నియమితులయ్యారు. ఆ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్ గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు

డీటీకి వినతి

మునుగోడు: రత్తిపల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణానికి దారి చూపించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు గురువారం డిప్యూటీ తహసీల్దార్ నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్, భిక్షం, యాదయ్య పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి



నల్లగొండ టూటౌన్: ప్రజావాణిలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



నకిరేకల్ : ప్రజావాణిలో దరఖాస్తులు అందజేస్తున్న ప్రజలు

నల్లగొండ టూటౌన్: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధికారులు ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని 48 వార్డుల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పలు వార్డుల్లో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికే కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం చేపట్టారన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేయాలన్నారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, ఇతర సిబ్బంది పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్ : మండలంలోని అన్ని గ్రామాలతోపాటు నకిరేకల్ మున్సిపాలిటీలో గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. స్థానిక వార్డు కౌన్సిలర్ దైద స్వప్న, కాంగ్రెస్ నేత దైద రవీందర్, వంటిపాక అంబేద్కర్, యాతాకుల నర్సింహ, మహేష్, అశ్విన్, నక్షత్, సతీష్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కేంద్రంలో..

చిట్యాల : మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డులతోపాటు గ్రామాల్లో గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అధికారులు వినతి పత్రాలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : ప్రజావాణిలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

నార్కట్‌పల్లి : గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గురువారం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని శాఖల గ్రామ స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, ఎంపీఓ సుధాకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

75 దరఖాస్తులు

మర్రిగూడ : కలెక్టర్ ఆదేశానుసారం గురువారం ప్రజావాణి కార్యక్రమం మండల వ్యాప్తంగా 20 గ్రామపంచాయతీల్లో ప్రారంభమైంది. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 75 దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు ఎంపీఓ రవికుమార్ తెలిపారు.



మర్రిగూడ : ఖుదాబక్షపల్లిలో దరఖాస్తు అందిస్తున్న సీపీఐ నాయకులు

నాంపల్లి : మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో గురువారం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ సమస్యలపై అధికారులు 124 దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ-11, విద్యుత్‌శాఖ-18, పంచాయతీరాజ్ శాఖ-63, వ్యవసాయ శాఖ-28, ఇతర సమస్యలపై 4 చొప్పున దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఎంపీడీఓ స్వర్ణకుమారి, కార్యదర్శులు, ఏఎస్ఎంలు పాల్గొన్నారు.

చండూరు : ప్రజా సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ప్రజావాణి కార్యక్రమం చేపట్టిందని తహసీల్దారు రాములు అన్నారు. గట్టుప్పల్‌లో గురువారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి షఫీ, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళల్లో ఆర్థిక స్వావలంబన కోసం కృషిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గస్థాయి డీఆర్‌డీఏ ఐకేపీ, సీసీలు, సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని నిరుపేద మహిళలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాలు అందిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సమావేశంలో ఏపీడీ మోహన్‌రెడ్డి, కొండ మట్టయ్య, ఆయా మండలాల ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండలంలోని నోముల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి: పేదింటి ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కావొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఆర్ఐ తరుణ్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, భాగ్యమ్మ, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, సిద్దగోని స్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

సబ్ సెంటర్ ప్రారంభం

గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆరోగ్య సబ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన సబ్ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం స్థానిక హైస్కూల్ ప్రహరీకి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీఎంహెచ్‌వో కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ గాదరి రామకృష్ణ, బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, సట్టు సత్తయ్య, సాగర్ల సైదులు, నేతగాని కృష్ణ, సీహెచ్ఓ శ్రీరాములు, మమత, శేఖర్, చిక్కుల శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

కనగల్ : యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, సామాజిక సేవకర్త కంబాల శివలీల అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం మండల కేంద్రంలో ఆమె పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో కానుగు ప్రసాద్, విప్లవ్, సాయితేజ, కుమార్, యశ్వంత్, రామలక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

నల్లగొండ టౌన్ : దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణంలోని కొమరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూలై 4న రైతు రక్షణ దినంగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. తుమ్మల వీరారెడ్డి, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పి.నర్సిరెడ్డి, వి.నారాయణరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, వెంకటరమణారెడ్డి, శంకరయ్య, సరోజ, అరుణ, కొండ వెంకన్న, రవీందర్‌కుమార్, మన్నెం భిక్షం, సైదాచారి, మట్టయ్య పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో..

దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో కొమురయ్య చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, పబ్బు వీరస్వామి, నర్సింహ, లెనిన్, మదార్, యూసుఫ్, సుజాత, యాదగిరి పాల్గొన్నారు.

చిట్యాల : దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చిట్యాలలో ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, శీల రాజయ్య, కత్తుల లింగస్వామి, భొబ్బిలి సుధాకర్‌రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య, బండారు జనార్దన్, శంకరయ్య పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్ : కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న నెల్లికంటి సత్యం

నకిరేకల్‌లో..

నకిరేకల్ : దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్‌లో జరుపుకున్నారు. కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, వంటెపాక కృష్ణ, ఆదిమల్ల శ్రీను, జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మాట్లాడుతున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. గురువారం చిట్యాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలల తరబడి నిధులు ఇవ్వకపోవడం వల్ల పంచాయతీల్లో పాలన కుంటుపడిందని, పారిశుద్ధ్యం కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో నెలనెలా గ్రామపంచాయతీలకు నిధులు ఇచ్చినట్లు చెప్పారు. పంచాయతీ కార్మికులపై విపరీతమైన పనిభారం పెరిగిందన్నారు. పంచాయతీ కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు గోదుమగడ్డ జలేందర్‌రెడ్డి, కందాటి రమేష్‌రెడ్డి, కోనేటి ఎల్లయ్య, అర్రూరి స్వామి, ఆగు అశోక్ ఉన్నారు.

పాఠశాలలు, కళాశాలల బంద్ ప్రశాంతం

నకిరేకల్ : నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ఎస్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఎస్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, రవీందర్, సింహాద్రి, గణేశ్, సందీప్, మహేష్, హేమంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల ర్యాలీ

రామగిరి(నల్లగొండ): ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తిప్పర్తి మండలంలోని పాఠశాలలను బంద్ చేసి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు భీమగాని గణేష్, మండల కార్యదర్శి గంటెకంపు ఏకలవ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, డీవైఎఫ్ఐ మండల నాయకులు దొంగరి నవీన్, శివప్రసాద్, నిశ్వంత్, మధు, ప్రశాంత్, భవాని, ప్రసాద్, అర్జున్, మణికంఠ, పరుశరామ్ పాల్గొన్నారు.

మునుగోడు: నీట్ పరీక్ష రద్దుచేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు మండల కేంద్రంలోని పాఠశాలలను బంద్ చేయించి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. చాపల విప్లవ్‌కుమార్, కట్ట లింగస్వామి, గోపగోని ఉదయ్, బండారి శంకర్, మల్లేష్, ఆంజనేయులు, వంశీకృష్ణ, సాయి, సిద్దిక్, శివ తదితరులు పాల్గొన్నారు.

చండూరు: ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చండూరు మండలం వ్యాప్తంగా గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఇరిగి ప్రవీణ్ గడ్డం నవీన్, కూరపాటి పరమేష్ హరికృష్ణ, సైదులు, గడ్డం పవన్, బరిగెల నిఖిల్, గడ్డం సాయి, ఏర్పుల శంకర్ , అజిత్, నవీన్, మహేష్, రాజు, చరణ్. చింటు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : నీట్ పరీక్ష రద్దు చేసి, తిరిగి పరీక్ష నిర్వహించాలని, లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ గట్టుప్పల్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. బొట్టు శివకుమార్, వావిళ్ళ నరసింహ, మలిగే శివ, బొట్టు శ్రీకాంత్, వల్లూరి శ్రీశైలం, యాదగిరి, జ్యోతి ,మహేశ్వరి, అనూష, పూజ పాల్గొన్నారు.



తిప్పర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కనగల్: నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కనగల్‌లో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో మహ్మద్ అక్రమ్, కందుల శివ, సమద్, విప్లవ్, ప్రసాద్, యశ్వంత్, హేమంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : నీట్ పరీక్ష లీకేజీ కారకులను కఠినంగా శిక్షించి తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల విద్యాధికారికి ఆయా విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం ఇచ్చారు. గుండెబోయిన మత్స్యగిరి, గాజుల రవితేజ, దేశగోని విఘ్నేష్, రెముడాల కిరణ్, గోలి అరవింద్, అరూరి శివకుమార్, దేశబోయిన లింగస్వామి, అజిత్‌కుమార్, చిన్నం వెంకటేష్, గోలి సాయికిరణ్, కూరాకుల బాలరాజు, గుర్రం అరుణ్, ప్రణీత్‌కుమార్, దండు పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.

కేతేపల్లి: నీట్ ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ మండలంలో ప్రశాంతంగా ముసిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఎస్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌కుమార్‌యాదవ్, డివిజన్ కార్యదర్శి రవీందర్, పి.సింహాద్రి, నోముల గణేశ్, సందీప్, మహేష్, హేమంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



చండూరు : బోడంగిపర్తి గ్రామంలో..



చిట్యాల : వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నాంపల్లి : విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పాఠశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో చంద్రమౌళి, కుర్వవరం, శివ, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ : నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, ఊరిపక్క నరసింహ, గడ్డం నాని, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చెరువులను అభివృద్ధి చేయించాలని వినతి

మునుగోడు: మండలంలోని చెరువులు, కుంటలను అభివృద్ధి చేయించి వాటిలో వర్షం నీరు నిల్వ ఉండేలా చూడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి కోరారు. అదేవిధంగా మండలంలోని పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. మునుగోడులో డ్రెయినేజీ సమస్య అధికంగా ఉందని, ప్రతి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ: పీఆర్‌టీయూ టీఎస్ సభ్యురాలు కట్ట మమత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి గురువారం మమత భర్త కట్ట అనంతరెడ్డిని పరామర్శించి మమత చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం అనంతరెడ్డికి సంఘం సంక్షేమ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఎస్. ఫణికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్, గొర్రె సుదర్శన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జానారెడ్డి, రామచంద్రు, నిరంజన్‌రెడ్డి, తరాల పరమేష్ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న పూల రవీందర్

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ రవి

రామగిరి (నల్లగొండ): ధరణి పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని నల్లగొండ ఆర్డీఓ రవి అన్నారు. గురువారం తిప్పర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో ధరణి సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధరణి ఫైల్స్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

మునుగోడు: ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరుతూ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు భవనం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కంభంపాటి భూపాల్, బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్ గౌడ్, పుల్కరం సైదులు, కంబంపాటి నర్సింహ, నరేందర్ పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


నల్లగొండ టూటౌన్: కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని కోరుతూ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గురువారం డీఆర్‌ఓ రాజ్యలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినా హామీలు నెరవేర్చలేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న రూ.2500 వెంటనే బకాయిలతో సహా 15 వేలు ఇవ్వాలని కోరారు. కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం గత ఏడాది డిసెంబరు నుంచి అమలు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన యువతులకు స్కూటీలు ఇవ్వాలని కోరారు. విద్యార్థి హామీ కింద ఇస్తామన్న రూ.5 లక్షల విద్యార్థుల హామీ కార్డు, మహిళలకు పెన్షన్ రూ.4 వేలకు పెంచి బకాయిలతో సహా చెల్లించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెల్ల కాశమ్మ ఎస్.విజయ, జి.భద్రమ్మ, డి.అరుణ, నాగేశ్వరి, స్వాతి, సునిత, కవిత, భవాని, నాగమణి, భువనేశ్వరి పాల్గొన్నారు.



డీఆర్‌ఓకు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు

శివుడికి పంచామృతాభిషేకం

రామగిరి (నల్లగొండ): మాస శివరాత్రి సందర్భంగా గురువారం నల్లగొండలోని రామకోటి స్తూప ఆలయంలో అర్చకులు పరమశివుడికి పంచామృతాభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శివనామ స్మరణతో ఆలయం మారుమోగింది. కార్యక్రమంలో భావన శ్రీనివాసరావు, ఝాన్సీ రాణి, అరూరు సత్యనారాయణ, గుడిపాటి సత్యనారాయణ, శివకోటి నెహ్రూ, కిశోర్, సామ ప్రభాకర్‌రెడ్డి, సింగం ప్రవీణ్‌కుమార్, శేఖర్, వెంకట్ పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు

పౌరాణిక నాటక ప్రదర్శన

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని సురభి థియేటర్‌లో శ్రీ శారద విజయ నాట్య మండలి సురభి వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సతీ సావిత్రి పౌరాణిక నాటకాన్ని ఉచితంగా ప్రదర్శించారు. మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్టిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు

శాలిగౌరారం: మండలంలో నలుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు ఇన్‌చార్జ్ మండల విద్యాధికారి ఎం.నాగయ్య గురువారం తెలిపారు. పెర్కకొండారం, శాలిగౌరారం జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన నూక సాయిగణేశ్, బొడ్డు యజ్ఞశ్రీ, వల్లాల మోడల్‌స్కూల్‌కు చెందిన వనమ ప్రణీత, కర్నాటి తేజస్వినిలు సీట్లు సాధించారని పేర్కొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

మర్రిగూడ : బడి ఈడు పిల్లలను తప్పకుండా బడిలో చేర్పించాలని దామెరభీమనపల్లి ఉపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం, కె.శ్రీను విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. గురువారం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్య మైన విద్య అందుతుందన్నారు.

పాల సంఘం ఎన్నికలు నిర్వహించాలని ధర్నా



ధర్నా చేస్తున్న పాడి రైతులు, కాంగ్రెస్ నాయకులు

చిట్యాల : మండలంలోని వనిపాకల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాడిరైతులు గురువారం చిట్యాల పాలకేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఓటర్ల జాబితా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటలలోపు ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సమాచారం తెలియజేస్తామని మేనేజర్ చిన్నారెడ్డి తెలియజేయడంతో రైతులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో కొన్‌రెడ్డి మహిపాల్‌రెడ్డి, ఏళ్ల వెంకట్‌రెడ్డి, కట్టంగూరి మల్లేశం, బట్టు ఐలేష్, కంబాలపల్లి కొమరయ్య, మేడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.